సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel


సంపుటి : 02 | సంచిక : 30 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం | 11.05.2025



## అందాల పోటీలు షురూ

- 110 దేశాలకు చెందిన ప్రతినిధుల ర్యాంప్ వాక్
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి 2 లో

హైదరాబాద్ మహా నగరంలో మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. దేశీయ ముఖ్యంగా తెలంగాణ సంప్రదాయ సాంస్కృతిక కళలు, పోటీదారుల పాశ్చాత్య కళా ప్రదర్శనల మధ్య మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమైనట్టు సీఎంతో పాటు మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ కరతాల ధ్వనుల మధ్య ప్రకటించారు. - మన చౌరాస్తా, హైదరాబాద్




3 లో

## 'సోషల్ మీడియా శక్తివంతమైంది'

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

General News



# అట్టహాసంగా మొదలైన అందాల పోటీలు

- 110 దేశాలకు చెందిన ప్రతినిధులు ర్యాంప్ వాక్
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

**హైదారాబాద్, మన చౌరాస్తా :**

హైదరాబాద్ మహా నగరంలో మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. దేశీయ ముఖ్యంగా తెలంగాణ సంప్రదాయ సాంస్కృతిక కళలు, పోటీదారుల పాశ్చాత్య కళా ప్రదర్శనల మధ్య మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమైనట్టు సీఎంతో పాటు మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ కరతాల ధ్వనుల మధ్య ప్రకటించారు. 110 దేశాలకు చెందిన ప్రతినిధులు ర్యాంప్ పై ప్రదర్శనగా వచ్చారు. చివరలో మిస్ ఇండియా నందిని గుప్తా త్రివర్ణ పతాకంతో కార్యక్రమానికి అదనపు ఆకర్షణగా నిలిచారు. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతున్న సైనికులకు అండగా, వారి ధైర్య సాహసాలకు నిర్వాహకులు సెల్యూట్ ప్రకటించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా లంబాడా కళాకారులు డప్పు, నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రపంచంలోనే ఒకటైన పురాతన కళగా నిర్వాహకులు ప్రకటించారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు ప్రభుత్వ సలహాదారులు, కార్పొరేషన్ చైర్మన్లు, పలువురు ప్రజాప్రతిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







## కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగాలి

### అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

**జనగామ, మన చౌరాస్తా :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలం ఖిలా షాపూర్, జాఫర్ గూడెం, అశ్వరావుపల్లి, వెల్ది, గోవర్ధనగిరిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి కొనుగోలుకు సంబందించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంకు తేమశాతం రాగానే కొనుగోలు ప్రక్రియ మొదలవ్వాలని, ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని సరిపడా టార్పాలిన్లను, గన్ని సంచులను అందుబాటులో ఉంచుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి అనుగుణంగా లారీలను ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్, సివిల్ సప్లై అధికారులు, మండల తహసీల్దార్ పాల్గొన్నారు.



## పశువులు అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- **జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్**
- **కుందారం క్రాస్ వద్ద పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు**

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** పశువుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు మండలంలోని కుందారం క్రాస్ రోడ్ వద్ద జనగామ – సూర్యాపేట జాతీయ రహదారిపై పోలీస్ చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. శనివారం ఈ చెక్ పోస్టును జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సీపీ ఆదేశానుసారం రానున్న బక్రీద్ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణా నివారణకు చట్టపరమైన చర్యల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టినట్టు తెలిపారు. అక్రమ పశు రవాణా నియంత్రణ కోసం నేటి నుంచి బక్రీద్ ముగిసే వరకు పోలీస్ చెక్ పోస్ట్ పనిచేస్తుందన్నారు. ఈ రూట్ లో తీసుకెళ్లే పశువులకు సంబంధించి పశువైద్యాధికారి ధృవీకరించిన సరైన పత్రాలను కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

Local News



# మిషన్ శక్తితో మహిళా సాధికారత

- మహిళా చైతన్యం, బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి
- జిల్లా వ్యాప్తంగా 395 అవగాహన సదస్సు నిర్వహణ

**జనగామ, మన చౌరాస్తా :**

మిషన్ శక్తి ద్వారా జిల్లాలోని బాల, బాలికలకు భద్రత, భరోసా కల్పించడంతోపాటు మహిళల సాధికారత కోసం వివిధ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ శాఖ ద్వారా మహిళలు సామాజిక, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించడం కోసం క్షేత్రస్థాయిలో మహిళా చైతన్యానికి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 395 అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. తద్వారా జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య సభ్యులకు మొత్తం 31,247 మందికి మహిళా సాధికారతకు కావల్సిన అన్ని ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా అవగాహన కల్పస్తున్నారు. అలాగే బాల బాలికల సంరక్షణ, అభివృద్ధి, రక్షణ కోసం వివిధ చర్యలు తీసుకుంటున్నారు.



బాలికలు ఉపయోగించిన శానిటరీ నాప్కిన్స్ ని చెత్త డబ్బాల్లో వేయటం వల్ల నాప్కిన్లోని ప్రమాదకరమైన రసాయనాల కారణంగా ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తకుండా.. ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికల కోసం ఇన్సినరేటర్లను జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలల్లో ఏర్పాటు చేశారు.

జిల్లా సంక్షేమ అధికారిణి, జిల్లా హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ (డీహెచ్ ఈడబ్ల్యూ) నిర్వహించిన బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం కింద జిల్లాలోని 12 కేజీబీవీలు, మోడల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, సాంఘీక సంక్షేమ కళాశాలలు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, ఎస్టీ డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం రుతుక్రమ సంరక్షణకు శానిటరీ నాప్కిన్ లను దహనం చేసే ఇన్సినరేటర్ (దహన యంత్రం) లను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా బాలికల భద్రత, రక్షణ, రుతుచక్ర పరిశుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం, తదితర అంశాల పైన అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యంత జాగ్రత్తగా వీటిని ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరిందని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు.

### ఇన్సినరేటర్ మాకు చాలా ఉపయోగకరం



ఈ శానిటరీ నాప్కిన్స్ దహన యంత్రాన్ని మేము బాగా ఉపయోగించుకుంటున్నాం. ఒకప్పుడు వాడిన నాప్కిన్లను చెత్త డబ్బాల్లో వేసేవాళ్లాం. దాంతో దుర్వాసన వచ్చేది. ఇప్పుడు ఈ యంత్రంతో ఆ ఇబ్బంది పోయింది.

*- సిహెచ్. వినిత, 9వ తరగతి,*
**కేజీబీవీ, లింగాల ఘనపురం**

### సురక్షితంగా ఉంటున్నాం..



ఈ ఇన్సినరేటర్ వాడకంతో మాకు ఎలాంటి ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తకుండా సురక్షితంగా ఉంటున్నాం. గతంలో వాడిన వాటిని చెత్తలో వేసే వాళ్లం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.

*- ఏ.తేజ శ్రీ, 9వ తరగతి,*
**కేజీబీవీ, పాలకుర్తి**

## సోషల్ మీడియా అంత్యంత శక్తి వంతమైంది


- యువత దానికి అడిక్ట్ అయిపోయింది
- ప్రతిపక్షాల అసత్య ప్రచాలను తిప్పికొట్టాలి
- ఎమ్మెల్యే కడియం, ఎంపీ కావ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** అత్యంత వేగంగా సమాచార సేకరణకు సోషల్ మీడియా ఆయుధంగా మారిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ సోషల్ మీడియా వారియర్స్ వర్క్ షాప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కావ్య, టీపీసీసీ సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నే సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ప్రస్తుతం వార్త ప్రసార సాధనాలతో అవసరం లేకుండా ప్రపంచంలో ఎక్కడ ఎం జరిగిన సోషల్ మీడియా ద్వారా క్షణాలలో తెలిసిపోతుందన్నారు. అందుకే సోషల్ మీడియా అత్యంత శక్తివంతమైన సాధనంగా మారిందని తెలిపారు. ప్రస్తుతం యువత సోషల్ మీడియాకు అడిక్ట్ అయిపోయారని అన్నారు. రాజకీయ రంగంలో సైతం సోషల్ మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తోందని వెల్లడించారు. అందుకే కొన్ని రాజకీయ పార్టీలు సోషల్ మీడియాపై వందల కోట్లు ఖర్చు చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో బిఆరఎస్ అధికారం కోల్పోయాక సోషల్ మీడియాను ఆయుధంగా మార్చుకొని విదేశాలలో కార్యాలయాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యాలనుప్రచారం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సైతం సోషల్ మీడియాను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందులో భాగంగానే నేడు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి సారిగా నిర్వహించినట్లు వెల్లడించారు. సోషల్ మీడియా వారియర్స్ ను స్థానిక మండల, గ్రామ నాయకులు కలుపుకొని వెళ్లాలని, వారిని ప్రోత్సాహించాలని సూచించారు. స్థానిక నాయకత్వం వారికీ అండగా నిలవాలని తెలిపారు. సోషల్ మీడియా, యువజన కాంగ్రెస్ విభాగలలో అక్టివ్ గా పని చేసే వారికీ ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే ఎజెండా గా ముందుకు వెళదామని పిలుపునిచ్చారు. ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం సోషల్ మీడియా సమన్వయకర్తలదే ముఖ్య పాత్ర ఉంటుందన్నారు. ప్రతిపక్షాల అసత్య ప్రచాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్, యువజన కాంగ్రెస్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.



## భారత్ కోసం పూజలు

**జనగామ, మన చౌరాస్తా :** భారత్, పాక్ పోరాటంలో భారత్ గెలవాలని కోరుతూ జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీఉమామహేశ్వర దేవాలయంలో శనివారం పూజలు చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు చుంచు శ్రీకాంత్ మాట్లాడుతూ భారత సైన్యం అనుమతిస్తే సైన్యంలో చేరీ భారత ఆర్మీ తరపున పాకిస్తాన్ కి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతీ పౌరుడు ముందుండాలన్నారు. కార్యక్రమంలో కిరణ్, రాజు, వినయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఫస్ట్ లుక్ అదుర్స్

విజయ్ దేవరకొండ ఈ నెలలోనే 'కింగ్డమ్' సినిమాతో సందడి చేయనున్నారు. ఆ తర్వాత ఆయన చేయనున్న సినిమాలు ఇప్పటికే ఖరారైన సంగతి తెలిసిందే. రెండు సినిమాలూ సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాయి. విజయ్ దేవరకొండ పుట్టినరోజుని పురస్కరించుకుని శుక్రవారం ఆయా సినిమాలకి సంబంధించిన పోస్టర్లని విడుదల చేశాయి చిత్రబృందాలు.  విజయ్ దేవరకొండ  కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్, టి.సిరీస్ సంస్థలు కలిసి ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ నిర్మాతలు. ఇందులో విజయ్ సరసన రష్మిక కథానాయిక. బ్రిటిష్‌పాలన కాలం నేపథ్యంలో, 1854,1878 మధ్య జరిగిన చారిత్రక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానుంది. విజయ్ ధ్యానముద్రలో ఉన్న లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో, ఇప్పటివరకూ ఎవరూ స్పృశించని కథాంశంతో వస్తున్న ఓ శక్తిమంతమైన సినిమా ఇదని చిత్రవర్గాలు తెలిపాయి.  విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, రవికిరణ్ కోలా దర్శకత్వంలోనూ ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.  గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా, పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా రూపొందుతోంది.  త్వరలోనే రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభిస్తున్నట్టు-గా ప్రకటిస్తూ, లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం. భారతీయ సైన్యానికి తన వంతు బాధ్యతగా విరాళాన్ని అందజేయనున్నట్టు- తెలిపారు కథానాయకుడు విజయ్ దేవరకొండ. రానున్న కొన్ని వారాలపాటు- తన క్లాత్ బ్రాండిరగ్ రౌడీ వేర్ అమ్మకాలతో వచ్చే లాభాల్లో కొంత వాటాని భారత సైన్యానికి విరాళంగా ఇవ్వనున్నట్టు- ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా మాత్రమే కాదు, మేడ్ ఫర్ ఇండియా కూడా అంటూ తన సామాజిక మాధ్యమాల ద్వారా ఓ పోస్ట్‌ని పంచుకున్నారు విజయ్.

